యురేనియంతో తెలంగాణకే ముప్పు

ప్రజానీకం ఏకమై తవ్వకాలను తిప్పికొట్టాలి : నర్సిరెడ్డి

నవతెలంగాణ-పీఏపల్లి

యురేనియం తవ్వకాల వల్ల యావత్ తెలంగాణకే ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రజానీక మంతా ఏకమై యురేనియం తవ్వకాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా తవ్వకాల నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని కోరారు. నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలం పెద్దగట్టు, లంబాపూర్, పెద్దవూర మండలం పర్వేదుల, పులిచర్ల గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) బృందం బుధవారం పర్యటించింది. పలుచోట్ల ఎమ్మెల్సీ ఎ. నర్సిరెడ్డి మాట్లాడుతూ... యురేనియం తవ్వకాలను ఆ గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికే పలు గ్రామాల్లో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారని తెలిపారు. ప్రజాభిప్రాయానికి

వ్యతిరేకంగా ఎటువంటి సర్వేలుగానీ, తవ్వకాలకు సంబంధించిన పనులుగానీ చేపట్టరాదని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదిశగా చూడాలని, కేంద్రానికి సీఎం లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. యురేనియం తవ్వకాలు చేపట్టొద్దని శాసనమండలిలో చర్చ జరిగేలా చూస్తానన్నారు. ఇతర దేశాలన్నీ నేడు అణువిద్యుత్ కేంద్రాలను మూసేందుకు ప్రయత్నిస్తుంటే మన దేశంలో కొత్తగా ఆ కేంద్రాలను పెట్టాలనుకోవడం అవివేకం, అశాస్త్రీయమన్నారు. మల్లాపూర్ ప్లాంట్‌లో జరగరాని ప్రమాదం ఏమైనా జరిగితే తెలంగాణలోని సగం ప్రాంతం నాశనమ య్యే ప్రమాదముందన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకూ ముప్పు పొంచి ఉంటుందన్నారు. ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎం. రాజశేఖర్‌రెడ్డి, జి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. సైదులు, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసాచారి, కోశాధికారి పి. వెంకటేశం, జిల్లా కార్యదర్శులు ఎల్.సత్యనారాయణ, జి.నర్సింహ్మా, వి.రాజు, యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, టీఆర్ఎస్‌వీ కేవీ నాయకులు బషీర్, పెద్దగట్టు సర్పంచ్ నరేందర్, పర్వేదుల మాజీ సర్పంచ్ దుబ్బ రవి, ఉపసర్పంచ్ రమావత్ బాబూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌పై టీఆర్ఎస్ నాయకుల దాడి

మొరం తవ్వకాలపై గొడవ

- సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలంలో ఘటన

నవతెలంగాణ- వట్‌పల్లి

మొరం తవ్వకాల విషయంలో తలెత్తిన వివాదంతో దళిత సర్పంచ్‌పై టీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం పాల్వాట్లలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం చేపట్టిన 30 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి మాణెమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత సర్పంచ్ రాఘవేందర్ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గ్రామంలోని బురదమయమైన రోడ్లపై మొరం పోయాలనుకున్నారు. మొదటి రోజు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో నుంచి మొరం తరలించారు. రెండో రోజు అదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఆగం శివకుమార్, ఆగం మహేశ్ మొరం తవ్వినా ప్రాంతానికి వెళ్లి సర్పంచిని పిలిపించారు. 'ఇక్కడ మొరం ఎవరు తవ్వమన్నారు. ఇది ప్రభుత్వ భూమి అని ఎవరు చెప్పారు' అని ప్రశ్నించారు. దీంతో సర్పంచ్ ప్రత్యేకాధికారి మాణెమ్మకు ఫోను చేసి విషయం వివరించారు. ఘటనా స్థలానికి వెళ్లిన అధికారి మాణెమ్మ

ఇది ప్రభుత్వ భూమే అని చెప్పారు. అదేమీ పట్టించుకోకుండా వారిద్దరూ సర్పంచ్‌ను కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించిన 30 రోజుల ప్రణాళిక సమావేశంలోనూ సర్పంచ్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా తమ మీద ఏమైనా కేసులు బనాయిస్తే అంతు చూస్తామని బెదిరించారు. దీంతో ఆందోళనకు గురైన సర్పంచ్ రెండు రోజుల నుంచి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదు. విషయం తెలుసుకున్న కుల సంఘాల నాయకులు సర్పంచ్‌ను పరామర్శించారు. వారి సాయంతో సదరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు రాఘవేందర్ తెలిపారు.

జాతీయ రహదారి పక్కన తుపాకీ

నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో దండుమల్కాపురం సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన సింగిల్ బ్యారెల్ తుపాకీ బుధవారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్‌లో జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఈ తుపాకీ లభ్యమైంది. మైదాన ప్రాంతంలో లుంగీలో కట్టి పడేశారు. పశువుల కాపరులు గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఘటన స్థలానికి సీఐ వెంకటేశ్వర్లు వెళ్లి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

ఆ బాధ సహజమే..

- హైబీపీతో చికిత్స తీసుకోవడం వల్లే రెండు రోజులు ఫోన్ స్విచాఫ్
- పదవి లేకపోయినా జిల్లా అభివృద్ధికే ప్రాధాన్యత : ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- మచ్చలేకుండా పని చేస్తున్నానంటూ కంటతడి

నవతెలంగాణ - ఆదిలాబాద్‌రూరల్

మంత్రి పదవి రాలేదనే బాధ సహజంగా నే ఉంటుందని, దీనిపై లేనిపోని పుకార్లు సృష్టించడం సరికాదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. తన రాజకీయ జీవితం లో మచ్చలేకుండాపని చేస్తున్నానంటూ కంట తడి పెట్టుకున్నారు. హైబీపీతో కొంత అనారోగ్యానికి గురై చికిత్స పొందానని, అందువల్లే రెండ్రోజులు ఫోన్ స్విచాఫ్ చేశానని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు మంత్రివర్గంలో చోటుకల్పించారని చెప్పారు. ఈ దఫా కూడా మంత్రి పదవి వస్తుందని భావించామని, కార్యకర్తలు అడిగినా ఇదే విషయం చెప్పానని అన్నారు. కానీ, పదవి రాకపోవడంతో కొంత మనస్తాపం చెందానని, దీంతో బీపీ పెరిగిందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు రెండ్రోజులు విశ్రాంతి తీసుకున్నానని, ఆ సమయంలో ఫోన్ కూడా స్విచాఫ్ చేశానని చెప్పారు. దీనిపై స్థానికంగా, మీడియాలో లేనిపోని పుకార్లు సృష్టించారన్నారు. మంత్రి పదవి వచ్చినా, రాకపోయినా జిల్లా అభివృద్ధికే మొదటి



ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తానని చెప్పారు. గతంలో మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా తనపై ఎలాంటి ఫిర్యాదులూ లేకుండా పని చేస్తున్నానంటూ ఒకింత కంటతడి పెట్టుకున్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డీసీసీబీ చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీషా, జడ్పీ వైస్ చైర్మన్ ఆరె రాజన్న, టీఆర్ఎస్ నాయకులు యూనుస్ అక్బానీ పాల్గొన్నారు.

కార్యకర్త ఆత్మహత్యాయత్నం

ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహిస్తుండగానే.. ఎమ్మెల్యేకు మంత్రి పదవి రాలేదని ఓ కార్యకర్త ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ఫిల్టర్‌బెడ్‌కు చెందిన కార్యకర్త వాహ్మారే ప్రశాంత్ కిరోసిన్ పోసుకున్నాడు. గమనించిన నాయకులు, కార్యకర్తలు వెంటనే అతన్ని అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత

టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే యూరియా కొరత ఏర్పడిందని టీపీసీసీ అధ్యక్షులు, నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా, రుణమాఫీ, రైతుబంధుపై ధర్నాలు చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఉత్తమ్ మాట్లాడారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో టీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడిస్తామన్నారు. 2018ఎన్నికల్లో రూ.లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ ఊసెత్తడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో నాలుగు విడతలుగా చేసిన రుణమాఫీ బ్యాంకర్ల వడ్డీకే సరిపోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఏకకాలంలో రుణమాపీ చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. జనగామ కలెక్టరేట్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసీ మధుకు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో రెండోసారి

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదన్నారు యూరియా కోసం రైతులు ఎరువుల కేంద్రాల ఎదుట పడిగాపులు కాస్తున్నారని వాపోయారు. జహీరాబాద్‌లో టీపీసీసీ రాష్ట్ర నాయకులు వై.నరోత్తం ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లోని డీఆర్ఓ ప్రవీణ్యకు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం:భట్టి

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు కేసీఆర్ చేస్తున్న మోసాన్ని అసెంబ్లీ వేదికంగా ఎండగడుతామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అందుకు ప్రజల కోణంలో అధ్యయనం చేయాలనీ, అంశాలవారీగా నిర్దిష్టమైన సమాచారం సేకరించాలని సూచించారు. బుధవారం సీఎల్పీ కార్యాలయంలో టీపీసీసీ సబ్‌కమిటీ కన్వీనర్లతో ఆయన సమావేశమయ్యారు.

PUBLIC NOTICE
Advocate P.V.Agavane
BEFORE THE COURT OF MEMBER, MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL THANE/R.N. ROKADE/ AT THANE
MACP NO. 579/2018
EXH. NO. 19
Mr. Santosh Kisan Bhagat ....Apllicant
V/s.
Pacific Road Carriers ....Opponents
To,
Pacific Road Carriers.
Partner- Mr. Sandeep Singh Choudhary
2nd floor, MCH Complex, Puti Bowli Koti, Hyderabad, Andhra Pradesh, Telangana - 500 001.
Whereas the above named applicant has filed Accident Claims Application for the compensation of Rs. 1,00,000/- in the Tribunal against you and others.
You are hereby given notice to appear in the Tribunal in person or by pleader duly instructed and to file your say within 30 days from the publication of this notice. Failing which the said application will be heard in your absebce and determined ex-parte.
Given under my hand and seal on this 5th day of Sept. 2019.
SEAL
By Order,
Sd/-
Superintendent
Sd/-
M.A.C.T THANE
Motor Accident Claims Tribunal Thane

SRI LAKSHMI NAGAR COOPERATIVE HOUSING SOCIETY LTD.
(Regd. No. TA 289)
Road No.3, Sri Lakshmi Nagar Colony, Saidabad, Hyderabad - 500 059.
Date: 11.09.2019
NOTICE
Sub: General Body Meeting on 29.09.2019
Reg: The General Body Meeting of Sri Lakshminagar Cooperative Housing Society Ltd. will be held on 29-09-2019, Sunday at 10.30 A.M. at Y. Ramanadha Sarma Memorial Hall (Lakshminagar Community Hall), Lakshminagar, Saidabad, Hyderabad to consider the following agenda:
Agenda Points:
1. Presentation of a report on activities of the society.
2. Removal of members who are disqualified for being members of the Society for not attending two consecutive annual general meetings of the Society without leave of absence.
3. Removal of a member for having dual membership in the family.
4. Submission of expenditure statement for the period from 01-04-2019 to 31-08-2019.
5. Modifications to the forecast budget of the society for the year 2019-20.
6. Any other point with the permission of the Chair All the members of the Society are requested to attend the meeting.

Note: Lunch follows after the meeting. Families of the members are cordially invited to join for lunch at 12.30 pm.
Regards,
Sd/-
(ATLURI RADHAKRISHNA)
President
Note:
1. Please note that members who fail to attend two consecutive Annual General Body meetings of the society without leave of absence shall be disqualified for being a member of the society as per section 21(g) of Telangana State Cooperative Societies Act 1964 (Adapted) and bye-law No. 8 (viii) of the society

AIR FORCE STATION
BEGUMPET SECUNDERABAD
TENDER NOTICE : REGIMENTAL SHOPS
1.The Station Commander, Air Force Station Begumpet, on behalf of President of India invites applications to run the Regimental Shop (Provision Shop) at Air Force Station Begumpet from War Widows/ Widows of defense personnel killed while on duty, disabled soldier/ Ex- Servicemen and Spouse/ Widows of Ex-Serviceman etc. Subject to license period of five years with three years cooling off/ break period.
2. Tender form (costing Rs 50/-) can be collected from service Institute Office of this station from 13 September 2019 to 24 September 2019 Tender forms, duly filled, may be submitted on 24 September 2019 before 1200 hrs. Tenders will be opened on 25 September 2019 at 1000 Hrs"
Wg Cdr **(Shyam Sunder)**
AF Stn Begumpet

सिंडिकेट बैंक SyndicateBank
असेट रिकवरी मैनेजमेण्ट ब्रान्च, 6-3-666, 1ए अन्तस्तु, लाण्डीस अपर्ट्स, सीमा रेड्डीगुडा, सोमाजिगुडा, हैदराबाद, तेलंगाना-500082.
Ph & Fax : 040-23310215, 040-23310200
E-mail : armb.hyderabad@syndicatebank.co.in
Ref.No.3065/RAVILA F.389/2019

ऋणग्रहीता & जामीनदार	प्रतिभूति
मेसर्स్ రవిల ఎంటర్‌ప్రైజెస్, ఇ.నం.1-5-9/80, ప్లాట్ నం.80, గ్రీన్ కొల్ట్ కాలనీ, స్ట్రీట్ నం.8, హఫీజ్‌పేట, హైదరాబాద్-500007 శ్రీ.యం.వీర్ రెడ్డి, ఇ.నం.1-5-9/80, ప్లాట్ నం.80, గ్రీన్ కొల్ట్ కాలనీ, స్ట్రీట్ నం.8, హఫీజ్‌పేట, హైదరాబాద్-500007 శ్రీ. కార్తిక్ రెడ్డి, ఇ.నం.1-5-9/80, ప్లాట్ నం.80, గ్రీన్ కొల్ట్ కాలనీ, స్ట్రీట్ నం.8, హఫీజ్‌పేట, హైదరాబాద్-500007	ఎం. మల్లారెడ్డి, ఇ.నం.1-5-9/67, గ్రీన్ కొల్ట్ కాలనీ, స్ట్రీట్ నం.8, హఫీజ్‌పేట, హైదరాబాద్-500007

విషయం: SARFAESI చట్టం-2002 యొక్క సెక్షన్ 13(4)తో పఠింపబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎంటర్‌ప్రైజెస్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&8(6) క్రింద అమ్మకపు ప్రకటన
క్రింది సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాలలో దిగువ పేర్కొన్న ఆస్తిని **18.12.2018**న స్వాధీనంచేసుకున్నారు మరియు **ఏఆర్ఎంబీ శాఖ (అదేవిధంగా ఏఆర్ఎం శాఖ, హైదరాబాద్‌ను భాఖా బదిలీచేయబడినదీ)**కు మీదే చెల్లించాల్సి ఉన్న బకాయి మొత్తాలకు సంబంధించి దినపత్రికల్లో **21.12.2018**న ప్రచురించుట జరిగింది.
సెక్యూర్డ్ క్రెడిటర్ మీ నుండి **30.04.2019** నాటికి గల మొత్తాలు **రూ.5,71,09,481.09 (రూపాయలు ఐదు కోట్ల డెబ్భై ఒక లక్షల తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై ఒకటి మరియు తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు **01.05.2019** నుండి వడ్డీ& ఖర్చులను రికవర్‌చేయాల్సిఉంది.
సదరు చట్టం మరియు రూల్స్ క్రింద క్రింది సంతకందారుకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింది సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని https://syndicatebank.auctiontiger.net ద్వారా ఇ-వేలం విధానంలో అమ్మటకు ప్రతిపాదిస్తున్నారు.
1) **యజమాని/ఖాతాదారు పేరు: శ్రీ వై. రవీందర్ రెడ్డి.**
సరోజినీ దేవి రోడ్ (పాత అక్బర్ స్ట్రీట్) సికింద్రాబాద్ వద్దగల 6671చ.గ.లకుగాను 117.30చ.గ.ల విస్తీర్ణపు విడదీయబడని స్థలభాగంతోపాటు 3732చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న మున్సిపల్ నం.1-2-194 నుండి 218 (పాత నం.92, 92/ఏ, 92/బీ, 93& 93/ఏ)గల "స్వప్నలోక్"గా పిలువబడు భవనములో మున్సిపల్ నం.1-2-194 నుండి 218/801 నుండి 803గల ఎనిమిదవ అంతస్తు పై ఆఫీసు నం.లు 801, 802 & 803 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** దారి, **పడమర:** లిఫ్ట్& డక్ట్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
2) **యజమాని/ఖాతాదారు పేరు: శ్రీ వై. కార్తిక్ రెడ్డి.**
సరోజినీ దేవి రోడ్ (పాత అక్బర్ స్ట్రీట్) సికింద్రాబాద్ వద్దగల 6671చ.గ.లకుగాను 121.79చ.గ.ల విస్తీర్ణపు విడదీయబడని స్థలభాగంతోపాటు 3875చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న మున్సిపల్ నం.1-2-194 నుండి 218 (పాత నం.92, 92/ఏ, 92/బీ, 93& 93/ఏ)గల "స్వప్నలోక్"గా పిలువబడు భవనములో మున్సిపల్ నం.1-2-194 నుండి 218/804 నుండి 806గల ఎనిమిదవ అంతస్తు పై ఆఫీసు నం.లు 804, 805 & 806 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** ఆఫీసు నం.803, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఆఫీసు నం.807, **ఉత్తరం:** దారి.
ఈ ప్రకటన తేది నుండి **ముప్పై రోజు (30 రోజులలోగా** అమ్మకపు ప్రకటనలో చూపినట్లుగా పూర్తి బకాయిని చెల్లించుటకు మీకు ఇందుమూలంగా చిట్ట చివరి అవకాశంను ఇవ్వబడుతుంది, విఫలంచెందిన ఎడ్లైతే పై పేర్కొన్న ఆస్తిని SARFAESI చట్టం క్రింది విస్తృత మార్గదర్శకాల ప్రకారం విక్రయించబడుతుంది.
ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి
తేది: **04.09.2019** సిండికేట్ బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, సోమాజిగూడ.

SOPHIA TRAEXPO LIMITED
CIN: L21000TG1983PLC113227
Regd. Off. Flat No.401, D.No.6-3-1085/D, Dega Towers, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082 Telangana, Phone No: 04023325227
E-mail: sophiatraexpo@gmail.com
ప్రకటన
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 36వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిష్టర్డ ఆఫీస్: ఫ్లాట్ నెం.401, డోర్ నెం.6-3-1085/డి, దేగ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 వద్ద **సోమవారం, 30 సెప్టెంబర్, 2019**న **మ.03.00గం.లకు** వార్షికంగా నిర్వహించ బడును. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2018-19 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్వింగ్ పార్ట్‌ను కంపెనీ యొక్క సభ్యులకు డీమ్యాట్‌ఖాతాలో ఇమెయిల్ ఐడిలు నమోదుచేసుకున్న వారికి ఎలక్ట్రానికల్లీ మరియు ఇతర సభ్యులందరికీ వారి నమోదిత చిరునామాలకు భౌతిక విధానంలో పంపబడినవి. వార్షిక రిపోర్టు యొక్క డిస్ప్లే/ ఇమెయిల్ ట్రాన్స్‌మిషన్ **7 సెప్టెంబర్, 2019**న పూర్తి అయినది. సదరు పత్రాల యొక్క కాపీలు వేబ్‌సైట్ పై మరియు కార్యాలయపు పనివేళల్లో కంపెనీ యొక్క రిజిష్టర్డ ఆఫీస్ వద్ద తనిఖీ కొరకు అందుబాటులో ఉంటాయి.
ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు **శుక్రవారం, 27 సెప్టెంబర్, 2019** నుండి **సోమవారం, 30 సెప్టెంబర్, 2019 వరకు** (రెండు రోజులతోసహా) మూసియుండును.
సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారం యొక్క అన్ని అంశాలకు సంబంధించి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారం లావాదేవీలు జరుపవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పించుటకు అథారైజ్డ్ ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ లిమిటెడ్‌ను కంపెనీ నియమించింది.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం 27 సెప్టెంబర్, 2019న ఉ.9.00గం.లకు ప్రారంభమగును మరియు 29 సెప్టెంబర్, 2019న సా.5.00గం.లకు ముగియును (రెండు రోజులతోసహా) మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు అనువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్ డిసేబుల్ చేయబడును. ఈ కాల వ్యవధిలో, కటాఫ్ తేది అనగా 29 సెప్టెంబర్, 2019 నాటికి డిపాజిటరీస్‌లో నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా మెంబర్షిప్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ అనే విధంగా ఓటింగ్ సదుపాయం పొందుటకు అర్హులు. సమావేశంలో ఇ-ఓటింగ్ మరియు ఫిజికల్ ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు అనువి కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లింపు తీర్చిదిద్దిన వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.
కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న మరియు డిస్ప్లే నోటీసు తరువాత దీని సభ్యులుగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి సమావేశం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. అయితే, ఒకవేళ మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్‌తో ఇదివరకే నమోదు చేసుకున్నచో అపుడు మీ ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించ కోవచ్చును. ఓటు హక్కును పొందు క్రమంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీని కూడా మీరు సంప్రదించవచ్చును.
ఏజిఎం వద్ద ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మీటింగ్ హాజరవుతున్న సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోని వారు సమావేశంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సభ్యులు ఏజిఎంలో హాజరుకావచ్చును కాని సమావేశంలో మళ్లీ ఓటు హక్కును వినియోగించుటకు అనుమతి ఉండదు.
వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు, ఆర్థిక సంవత్సరం 2018-19 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫార్వింగ్ పార్ట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sophiatraexpo.com పై అందుబాటులో ఉంటుంది.
ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెస్ మరియు విధానానికి సంబంధించి, కంపెనీ యొక్క 36వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ప్రశ్నలను కలిగియున్న ఎవరైనా సభ్యుడు, సంప్రదించండి: శ్రీ.యెర్రప్రగడ మల్లికార్జున రావు, కంపెనీ యొక్క సైరన్ & హర్తకాలిక డైరెక్టర్ వారికి sophiatraexpo@gmail.com కు విచారణలను అతని/ఆమెకు మెయిల్ చేయవచ్చును లేదా అతనికి 040-23325227పై కాల్ చేయవచ్చును.
For Sophia Traexpo **Limited**
సం/- యెర్రప్రగడ మల్లికార్జున రావు
సైరన్ మరియు హర్తకాల డైరెక్టర్
DIN:00905266
తేది: 08-09-2019
ప్రదేశం: హైదరాబాద్

VIDYUT SHAVING PRODUCTS LTD
CIN:U93020AP1992PLC014688
Registered Office: 3-1186, Begumpet, Hyderabad, Kurnool - 500016.
Corporate office:4th Floor, Malhotra House, Opp. G.P.O., Fort, Mumbai - 400001 .
Phone No. 022 22697584/85, FAX-022-2269529, Email ID: gdarora@fournoblegroup.com.
Notice of Twenty Sixth (26th) Annual General Meeting and Book Closure:
Notice is hereby given that the Twenty Sixth (26th) Annual General Meeting of the Company will be held at H. No.6-3-1186, Malhotra House, Begumpet, Kurnool, Hyderabad 500016 Telangana State on Thursday, the 3rd of October, 2019 at 11:00 a.m. to transact the Ordinary Business as set out in the Notice of the Annual General Meeting. Notice of the Annual General Meeting with Annual Report for the Financial Year 2017-18 are been sent to all the members whose names appear on the register of members of the Company. A Member entitled to attend and vote at the Annual General Meeting is entitled to appoint a proxy to attend and vote instead of himself /herself and the proxy need not be a Member of the Company. All the Members are informed that the Ordinary Business as set out in the Notice of the Annual General Meeting may be transacted in the meeting. A Person whose name is recorded in the Register of Members or in the Register of Beneficial Owners maintained by the Company as on the Cut-Off Date, i.e., Wednesday 11th September, 2019 only shall be entitled to avail the facility of voting at the Annual General Meeting through ballot paper.
By and on behalf of the Board of Directors,
Sd/-
Date:- 12th September 2019 Vijaykumar Mahanand Tripathi.
Place:- Telangana Director (DIN: 02324287).
Note - The Members are requested to notify immediately the changes in their address, if any and update their Email IDs.